ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 29-3-2025 సమయం 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ఉగాది పండగ సందర్భంగా రాష్ట్రంలో పేదలందరికీ సన్నబియ్యం పంపిణీ చేసే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం రేపు ప్రారంభించనుంది.
2. రెండు కీలక జల విద్యుత్ ప్రాజెక్టుల అభివృద్ధికి తెలంగాణ-హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాలు ఈ రోజు అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి.
3. ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే 'మన్ కీ బాత్' కార్యక్రమం రేపు ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారమవుతుంది.
4. రాష్ట్రంలో రాబోయే మూడు రోజుల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు రెండు నుంచి మూడు డిగ్రీల సెల్సియస్ పెరిగే అవకాశం ఉంది.

-----------------------------

**SANNABIYYAM**

రాష్ట్రంలో పేదలందరికీ ప్రభుత్వం ఇకపై సన్నబియ్యం పంపిణీ చేసే కార్యక్రమాన్ని రేపు ఉగాది పండుగ సందర్భంగా ప్రారంభించనుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హుజుర్నగర్ శాసనసభ నియోజకవర్గంలో లాంఛనంగా ఈ కార్యక్రమాన్ని

ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమంపై మా ఆకాశవాణి ప్రతినిధి ఎంఎస్ లక్ష్మీ అందిస్తున్న నివేదిక...

**Voicecast: తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికీ ఇకపై సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నిన్న హైదరాబాద్ లో వెల్లడించారు. ప్రస్తుతం సరఫరా అవుతున్న దొడ్డు బియ్యంలో చాలా వరకు దుర్వినియోగం అవుతున్నాయన్నారు. దుర్వినియోగాన్ని ఆపడంతో పాటూ, పేదలకు నాణ్యమైన ఆహార సరఫరా చేసే ఉద్దేశ్యంతో సన్న బియ్యం పథకాన్ని చేబడుతున్నట్లు చెప్పారు. ఇక రాష్ట్రంలో అదనంగా మంజూరు చేయనున్న 30 లక్షల కార్డులతో కలిపి మొత్తం తెల్ల రేషన్ కార్డుల సంఖ్య కోటి కి చేరనుంది. దాదాపు మూడున్నర కోట్ల మంది వరకు ప్రజలు దీనివల్ల లబ్ది పొందుతారు. ఈ పథకం కింద ప్రభుత్వం 10 వేల 655 కోట్ల రూపాయిలు ఖర్చు చేస్తూండగా, ఇందులో 5 వేల 485 కోట్ల రూపాయిలను కేంద్ర ప్రభుత్వం సమకూరుస్తోంది. కాగా సన్న బియ్యం పంపిణీ కారణంగా ప్రభుత్వంపై అదనంగా 2 వేల 858 కోట్ల రూపాయిల భారం పడనుంది. ఇలా ఉండగా చౌకధరల దుకాణాల ద్వారా ఇతర నిత్యావసర సరుకులను కూడా అందించేందుకు ప్రభుత్వం యోచిస్తోంది.**

ఇలా ఉండగా, రేపు విశ్వావసు నామ ఉగాది పర్వదినం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాదులో అధికారికంగా వేడుకలు నిర్వహించనుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రజలు పాల్గొనే ఈ వేడుకలను రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ, దేవాదాయ శాఖలు సాంప్రదాయబద్ధంగా నిర్వహించనున్నాయి.

**MSL**

---------------------------

**పొన్నం ప్రభాకర్**

మట్టి పాత్రలు ఉపయోగించి ఆరోగ్యాన్ని రక్షించుకోవాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఉగాది సందర్భంగా హైదరాబాద్ లో కుమ్మరిసంఘం బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో మంత్రి మట్టిపాత్రలు పంపిణీ చేశారు. గవర్నర్, ముఖ్యమంత్రి, మంత్రులకు పొన్నం ప్రభాకర్ మట్టి పాత్రలు అందించారు.

**డెస్క్**

-----------------

**KODANGAL-BRAMMOTHSAVALU**

పేదల తిరుపతిగా పేరు పొందిన వికారాబాద్ జిల్లా కొడంగల్ శ్రీ మా లక్ష్మి వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. నాలుగో రోజు, ఈ ఉదయం స్వామి వారు వృక్ష వాహనంపై శ్రీకృష్ణుడిగా దర్శనం ఇచ్చారు. కాగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ రోజు సాయంత్రం స్వామివారిని దర్శించుకుంటారు. ఈ నేపథ్యంలో పోలీసులు ఏర్పాట్లు పూర్తి చేశారు. స్వామివారి దర్శనం అనంతరం, రాత్రి కొడంగల్ లో నిర్వహించే ఇఫ్తార్ విందు వేడుకల్లో ముఖ్యమంత్రి పాల్గొంటారు.

**పీటీసీ, వికారాబాద్**

--------------------

**రంజాన్**

ఎల్లుండి రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర వ్యాప్తంగా ఇఫ్తార్ విందులు జరుగుతున్నాయి. రంజాన్ మాసంలో నిన్న చివరి శుక్రవారం కావడంతో నిన్న రాత్రి రాష్ట్ర వ్యాప్తంగా పలు చోట్ల ప్రజా ప్రతినిధులు ఇఫ్తార్ విందులు నిర్వహించారు. సంగారెడ్డి జిల్లా జోగిపేటలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో రాష్ట్ర వైద్యారోగ్య మంత్రి దామోదర్ రాజానర్సింహ పాల్గొన్నారు. నల్గొండలోని మదీనా మసీదులో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో రోడ్లు,భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... మైనార్టీల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. నల్లగొండలో 140 కోట్ల రూపాయలతో లతీఫ్ గుట్టకు డబుల్ రోడ్డును వేసేందుకు ఏప్రిల్ 3న శంకుస్థాపన చేస్తామని ప్రకటించారు. కాగా, వివిధ జిల్లాల్లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమాల్లో ఎమ్మెల్యేలు, ఎంపీలు పాల్గొన్నారు.

**DESK, PTC-Sangareddy, Nalgonda**

-----------------------------

**జల విద్యుత్:**

రెండు కీలక జల విద్యుత్ ప్రాజెక్టుల అభివృద్ధికి తెలంగాణ- హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాలు ఈ రోజు అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. సిమ్లాలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, హిమాచల ప్రదేశ్

ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు సమక్షంలో అధికారులు MoUపై సంతకాలు చేశారు. 400 మెగా వాట్ల Seli జల విద్యుత్, 120 మెగా వాట్ల Miar జల విద్యుత్ కేంద్ర అభివృద్ధికి రెండు రాష్ట్రాలు ఈ ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానీయా, NPDCL మేనేజింగ్ డైరెక్టర్ ఛైర్మన్ ముషారఫ్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

**MSL**

---------------------------

**CHHATTISGARH MAOISTS KILLED**

ఛత్తీస్ ఘడ్ , సుక్మా జిల్లాలో భద్రతా దళాలకు , మావోయిస్టులకు మధ్య ఈ వేకువజామున జరిగిన ఎదురుకాల్పులలో 16 మంది మావోయిస్టులు మరణించారు. ఎదురు కాల్పుల్లో ఇద్దరు జవాన్లు గాయపడ్డారు. ఈ వేకువజామున కేర్లపాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు గాలింపు చర్యలు జరుపుతుండగా ఈ ఎదురు కాల్పులు జరిగాయని, 16 మృతదేహాలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. కాగా, గాలింపు చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.

**NSD**

-----------------------------

**కరాటే పోటీలు**

రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ గచ్చిబౌలి మైదానంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోన్న 4వ కియో జాతీయ కరాటే పోటీలు ఈ రోజు ముగియనున్నాయి. మూడు

రోజులుగా జరుగుతున్న ఈ పోటీల్లో వివిధ రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సాయంత్రం ముగింపు వేడుకల్లో విజేతలకు బహుమతుల ప్రధానం ఉంటుంది. కాగా, పోటీల్లో భాగంగా నిన్న సాయంత్రం స్పీకర్ గడ్డం ప్రసాద్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ కరాటే పోటీలను వీక్షించి, కరాటే అసోసియేషన్ తరఫున క్రీడాకారులకు బ్లాక్ బెల్టులు ప్రదానం చేశారు.

**Desk**

-----------------------------

**BREAK**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

-------------------

**PRESIDENT**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యావరణంపై జాతీయ సదస్సును న్యూఢిల్లీలోని విజ్ఞాన భవన్లో ఈ రోజు ప్రారంభించారు. రెండు రోజుల ఈ కార్యక్రమాన్ని జాతీయ హరిత తీర్పు సంఘం నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ... పర్యావరణ పరిరక్షణకు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

**(BYTE)**

**NSD**

--------------------------------

**MAN KI BAAT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే 'మన్ కీ బాత్' కార్యక్రమం రేపు ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారమవుతుంది. ఇది ప్రతినెలా ప్రసారమయ్యే రేడియో కార్యక్రమంలో 120వ సంచిక. కాగా, ఈ కార్యక్రమం ఆకాశవాణి, దూరదర్శన్ మొత్తం నెట్‌వర్క్, AIR న్యూస్ వెబ్‌సైట్, సమాచార, ప్రసార శాఖ YouTube ఛానెల్‌లలో కూడా ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. హిందీ ప్రసంగం ముగిసిన వెంటనే తెలుగు అనువాదం ప్రసారం అవుతుంది. రెండు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని ఆకాశవాణి కేంద్రాలు తెలుగు అనువాదాన్ని రేపు రాత్రి 8 గంటలకు పున: ప్రసారం చేస్తాయి.

**NSD**

-----------------------

**KOMATI REDDY**

నల్గొండలోని అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి సంబంధించి సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంటును నెల రోజుల్లో పూర్తిచేసి వినియోగంలోకి తేవాలని రోడ్లు భవనాల శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అధికారులను ఆదేశించారు. నల్గొండ సమీపంలోని శేషమ్మ గూడెం వద్ద నిర్మాణంలో ఉన్న సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంటు పనులను ఈ ఉదయం మంత్రి తనిఖీ చేశారు. 2014లో 38 కోట్ల రూపాయిల నిధులు మంజూరైనప్పటికీ ఇప్పటికీ పనులు పూర్తి కాకపోవడంపై మంత్రి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

**పీటీసీ, నల్గొండ**

------------------------

**TEMPERATURE:**

రాష్ట్రంలో రాబోయో మూడు రోజుల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు రెండు నుంచి మూడు డిగ్రీల సెల్సియస్ పెరిగే అవకాశం అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, ఖమ్మం, నల్లగొండ, వరంగల్ జిల్లాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు 44 డిగ్రీలకు చేరుకోవచ్చునని ఆ జిల్లాలకు ఆరేంజ్ హెచ్చరిక జారీ చేసింది. పిల్లలు, పెద్దలు పగటిపూట బయట తిరగవద్దని సూచించింది. కాగా, హైదరాబాద్ లో గరిష్టంగా నలభై డిగ్రీల వరకు ఉష్ణోగ్రత నమోదవుతుందని చెప్తూ ఎల్లో హెచ్చరిక జారీ చేసింది.

**PN**

-----------------------------

**ఉపాధి హామీ పథకం**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఉపాధి హామీ పథకం కింద పని చేసేవారికి రోజువారీ వేతనాన్ని 300 రూపాయిల నుంచి 307 రూపాయిలకు పెంచుతూ కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ ఉత్తర్వులు జారీచేసింది. కేంద్ర ప్రభుత్వం ప్రతి ఆర్థిక సంవత్సరం ప్రారంభంకావడానికి ముందు ఈ వేతనాలను సవరిస్తూ వస్తోంది. ఏప్రిల్ ఒకటో తేది నుంచి పెంచిన వేతనం అమల్లోకి వస్తుంది.

**DESK**

-----------------------------

**TDP:**

తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలో పలు ప్రాంతాలలో పార్టీ నాయకులు కార్యకర్తలు వేడుకలు జరుపుకుంటున్నారు. 1982లో ఇదే రోజున మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు పార్టీని స్థాపించారు. కాగా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఈ సందర్భంగా ఘనంగా వేడుకలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా, ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు నాయకులకు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

**DESK**

-----------------------------

**ఇందిరమ్మ ఇల్లు-సిరిసిల్లా**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని బోయినపల్లి మండలం మన్వాడ వద్ద గల మిడ్ మానేరు, శ్రీ రాజరాజేశ్వర ప్రాజెక్టు, ఇల్లంతకుంట మండలం, అనంత గిరి వద్ద ఉన్న అన్నపూర్ణ ప్రాజెక్ట్ నిర్మాణంతో ముంపునకు గురైన గ్రామాల ప్రజలు ఇందిరమ్మ ఇళ్ల కోసం ఏప్రిల్ 11లోగా దరఖాస్తులు చేసుకోవాలని ఆ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఒక ప్రకటనలో కోరారు.

**పీటీసీ, సిరిసిల్లా**

------------------------------

**10th Class Exams**

పదో తరగతి పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. సిరిసిల్లలోని గీతానగర్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి, అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు.

**పీటీసీ, సిరిసిల్లా**

-----------------------------

**HANMAKONDA**

హన్మకొండ జిల్లాలో మారణాయుధాలతో చెడ్డీ గ్యాంగ్ సంచరిస్తున్న దృశ్యాలు సీసీ టీవీ ఫుటేజ్ లో నమోదు కావటంతో భీమారం, గోపాలపురం ప్రాంతాల్లో పోలీసులు నిన్న రాత్రి నుంచి పోలీసులు గస్తీ నిర్వహిస్తున్నారు. మొన్న రాత్రి కాకతీయ యూనివర్సిటీ ముందు బత్తిని వెంకట నారాయణ అనే వ్యక్తి ఇంట్లో 500గ్రాముల వెండి చోరీ చేసినట్టు గుర్తించారు.

**పీటీసీ, వరంగల్**

------------------------------